


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com





ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 628 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర గురువారం 01 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం

## 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తాం

**-ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

2



## భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'

**-వరుసగా రెండు మిస్సైల్స్ పరీక్ష విజయవంతం**

**-150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా**

**-డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్**

**-త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు**

2




భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. బుధవారం ఒడిశా తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను స్వల్ప వ్యవధిలో ప్రయోగించి వాటి సామర్థ్యాన్ని విజయవంతంగా పరిశీలించారు. యూజర్ ఎవాల్యుయేషన్ ట్రయల్స్‌లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ప్రయోగించిన రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించాయని అధికారులు తెలిపారు. చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును ధృవీకరించుకున్నారు. డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. 'ప్రళయ్' క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు.

## జమ్మూకశ్మీర్‌లో ప్రాజెక్టుల వేగవంతం..

**చీనాబ్ నదిపై మరో ప్రాజెక్టుకు భారత్ గ్రీన్ సిగ్నల్**

సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా నిలిపివేసిన భారత్, పాకిస్థాన్‌తో జలవివాదంలో మరో కీలక ముందడుగు వేసింది. జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించ తలపెట్టిన 260 మెగావాట్ల దుల్హస్తీ స్టేజ్-II జలవిద్యుత్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల కమిటీ పర్యావరణ అనుమతులు మంజూరు చేసింది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ( ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. దీని అంచనా వ్యయం సుమారు రూ. 3,277 కోట్లు. ఇప్పటికే పనిచేస్తున్న 390 మెగావాట్ల దుల్హస్తీ స్టేజ్-× ప్లాంట్‌కు అనుబంధంగా దీన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 60.3 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో 8.27 హెక్టార్ల ప్రైవేట్ భూమిని సేకరించాల్సి ఉంటుంది.

2



## ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక

**పేదవాడి జీవితం మారేది అధికారుల చిత్తశుద్ధి వల్లేనని వ్యాఖ్య**

**2026లో మరింత వేగంగా పనిచేసి వికసిత్ ఆంధ్రాను నిర్మిద్దామని పిలుపు**

2026 నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ సహా అన్ని విభాగాల అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక అని ఆయన అభివర్ణించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చి తమ సొంత ఊళ్లను వదిలి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేస్తున్న అధికారుల త్యాగాలను తాము లోతుగా గుర్తిస్తున్నామని, వారి సేవలకు కృతజ్ఞతలు అని పవన్ పేర్కొన్నారు.

2







స్వేచ్ఛ! సమానత్వం !! సౌభ్రాతృత్వం!!!

"సర్వ ధర్మ సమభావః"

"సహృదయ మిత్రమండలి రజతోత్సవ సందర్భంగా...

విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించబడును.

ది.2-1-2026 శుక్రవారం ఉదయం 10 గం॥ల నుండి వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు
వ్యాసరచన అంశం : స్వామి వివేకానంద జీవితచరిత్ర నేటి యువత సామాజిక పాత్ర.
చిత్రలేఖనం అంశం : స్వామి వివేకానంద జీవిత సన్నివేశ ఘట్టాలు
గమనిక : వ్యాసరచనకు, డ్రాయింగ్‌నకు అవసరమగు పేపర్లు ఇవ్వబడును. ప్యాడ్ మరియు డ్రాయింగ్ మెటీరియల్ పాల్గొనేవారు తెచ్చుకోవలెను.

03-01-2026 శనివారం ఉదయం 10 గం॥ల నుండి దేశభక్తి గీతం పాటల పోటీలు నిర్వహించబడును.
(దేశభక్తి / స్ఫూర్తిదాయక గీతాలు మాత్రమే పాడవలెను)
జూనియర్స్ విభాగం : 7,8,9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు
సీనియర్స్ విభాగం : ఇంటర్, డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులు

వేదిక :
శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం, పాత బస్టాండ్ పిఠాపురం.

కావున సంబంధిత పాఠశాల మరియు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవలసినదిగా కోరుచున్నాము . 12వ తేది ఉదయం స్వామి వివేకానంద జయంతి & యువజన దినోత్సవం సందర్భంగా జరగనున్న సభలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరుగుతుంది.

వివరములకు :
79899 28289
94931 52556

సహృదయ మిత్రమండలి,
పిఠాపురం



# మంగళగిరి నిర్మల సీబీఎస్ఈ హైస్కూల్ యాజమాన్యంపై చిల్లపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం

**- 10వ తరగతి సర్టిఫికెట్లు వెంటనే అందజేయాలని ఆదేశం**



మంగళగిరి, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : మంగళగిరి నిర్మల సీబీఎస్ఈ హైస్కూల్‌లో 202425 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన 82 మంది విద్యార్థుల భవిష్యత్తుతో స్కూల్ యాజమాన్యం చెలగాటం ఆడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ & జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని ఆశ్రయించి తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ అంశంపై స్పందించిన చిల్లపల్లి శ్రీనివాసరావు బుధవారం మంగళగిరి ఆటోనగర్ లోని ఏపిఎంఎస్ఐడిసి కార్యాలయంలో నిర్మల స్కూల్ యాజమాన్యాన్ని కలిసి వివరణ కోరగా, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. అయితే దీనిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉన్నత చదువులను అభ్యసించేందుకు అత్యంత కీలకమైన 10వ తరగతి సర్టిఫికెట్లను ఎటువంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా, త్వరితగతిన విద్యార్థులకు అందించాలని స్పష్టంగా ఆదేశించారు. భవిష్యత్ తరాలను ప్రభావితం చేసే ఉన్నత విద్య, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ సర్టిఫికెట్లు కీలక భూమిక పోషిస్తాయని, మేధోపరమైన, సాంఘిక మరియు వ్యక్తిత్వ వికాసానికి ఇవి ఎంతో అవసరమని ఆయన తెలిపారు. సర్టిఫికెట్ల జారీలో జాప్యం విద్యార్థుల భవిష్యత్తును అడ్డుకుంటుందని హెచ్చరించారు. వెంటనే సమస్యను పరిష్కరించి 10వ తరగతి సర్టిఫికెట్లు అందించని పక్షంలో, స్కూల్ యాజమాన్యంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చిల్లపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు



## అంక భూపాలపురంలో ఎన్టీఆర్ భరోసా ముందస్తు పింఛన్లను టిడిపి నాయకులు

వలేటివారిపాలెం మండలంలో అంక భూపాల పురంపేదల పాలిట వరంగా మారిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కార్యక్రమం కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మోహన్ కుమార్ గంగాడి రవి పెగడ మల్లికార్జున మీసాల మల్లికార్జున సచివాలయ సిబ్బంది అల్లా బాషా యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఒకే తాటి పైన నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు

## బీద రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, :తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన బీద రవిచంద్రని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, రవిచంద్రని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చేజర్ల వెంకటేశ్వరరెడ్డిని కూడా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## పల్లవెంకన్న నర్సరీలో నూతన సంవత్సర సంబరాలు

. కడియం పల్లవెంకన్న నర్సరీలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అద్భుతమైన వన కూర్పును సృష్టించారు. వివిధ రంగులు, జాతుల మొక్కల సమ్మేళనంతో రూపొందించిన ఈ ఆకృతి అందరినీ ఆకట్టుకుంటోంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఏడాదిని సృజనాత్మకంగా ఆహ్వానించేలా మొక్కలతో "హ్యాపీ న్యూ ఇయర్ 2026" అనే అక్షరాలను ఆకర్షణీయంగా రూపొందించారు. వివిధ రకాల మొక్కల సోయగాలతో సుందరీకరించిన ఈ కూర్పు ప్రకృతి ప్రేమికులను, సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పల్లవెంకన్న నర్సరీ రైతు పల్ల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) కుమారులు, యువ రైతులు పల్ల వెంకటేష్, వినయ్ ఈ ఆకృతులను రూపకల్పన చేశారు. దాదాపు నాలుగు రోజులపాటు సుమారు 50 మంది కార్మికులు శ్రమించి వేల మొక్కలతో ఈ వన కూర్పును సిద్ధం చేసినట్లు నర్సరీ రైతులు తెలిపారు. సందర్శకుల సౌకర్యార్థం ఈ మొక్కల కూర్పును జనవరి 18 వరకూ నర్సరీలో ఉంచనున్నట్లు వారు వెల్లడించారు.

## భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'

ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సాలిడ్ ప్రొపెల్లెంట్ క్వాసీ-బాలిస్టిక్ మిసైల్. అత్యాధునిక నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలతో పనిచేసే ఈ క్షిపణి.. వివిధ రకాల వార్‌హెడ్‌లను మోసుకెళ్తూ శత్రువుల స్థావరాలపై విరుచుకుపడగలదు. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ తో పాటు పలు డీఆర్డీవో ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి సంస్థల సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు.ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సాల్వో లాంచ్ విజయవంతం కావడంతో క్షిపణి విశ్వసనీయత నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంపై డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.. త్వరలోనే ఈ క్షిపణి వ్యవస్థను సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.

## 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తాం

"2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు" అని ఆయన అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు.ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు

## జమ్మూకశ్మీర్‌లో ప్రాజెక్టుల వేగవంతం.

తాజా అనుమతులతో నిర్మాణ టెండర్లను పిలిచేందుకు చీనూజకి మార్గం సుగమమైంది.2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పశ్చిమ నదులపై తనకున్న హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. "సింధు జలాల ఒప్పందం 2025 ఏప్రిల్ 23 నుంచి నిలిపివేయబడింది" అని జూూజ తన సమావేశపు మినిట్స్‌లో స్పష్టంగా పేర్కొనడం ఈ ప్రాజెక్టు వేగవంతం వెనుక ఉన్న వ్యూహాన్ని తెలియజేస్తోంది.కేవలం దుల్హస్తీ-××మాత్రమే కాకుండా, చీనాబ్ నదిపై 1,856 మెగావాట్ల సావల్‌కోట్ ప్రాజెక్టుతో పాటు రాటిల్, బుర్సార్, పాకల్ దుల్ వంటి అనేక ఇతర ప్రాజెక్టుల పనులను కూడా భారత్ వేగవంతం చేస్తోంది. ఈ పరిణామాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. భారత్ చర్యలు ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, జోక్యం చేసుకోవాలని కోరుతూ ఐక్యరాజ్యసమితికి లేఖ రాసింది. అయితే, భారత్ ఒప్పందాన్ని పక్కనపెట్టినప్పటికీ, ఈ వివాదాన్ని విచారించే అధికారం తమకుందని అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కోర్టు (గాజూ) గతంలోనే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రాజెక్టులతో ముందుకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## సత్యదేవుని హుండీల లెక్కింపు

**- 36 రోజులకు రూ.1.92 కోట్లు ఆదాయం**



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపును బుధవారం నిర్వహించారు. గడచిన 36 రోజులకుగాను సత్యదేవుని హుండీల లెక్కింపు రూ.1,91,93,938/- (ఒక్క కోటి తొంభై ఒక్క లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు) ఆదాయం రాగా, బంగారం 13.800 గ్రాములు, వెండి 825 గ్రాములు, యుఎస్ఎ డాలర్లు 293, నరోదోయ్ బ్యాంక్ కరెన్సీ 1700, సౌతాఫ్రికన్ రిజర్వ్ బ్యాంక్ కరెన్సీ 500, యుఏఈ ధీరామ్స్ 20, సింగపూర్ డాలర్స్ 56, సౌధీ రియల్స్ 20, ఆస్ట్రేలియా డాలర్స్ 70, మలేషియా రింగ్గిట్స్ 43, ఇంగ్లాండ్ పౌండ్స్ 15, కువైట్ ధీనార్స్ 2తో పాటు మరికొంత విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీసిఆర్పిఎఫ్ సభ్యులు



ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 31: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఏపీసిఆర్పిఎఫ్) అధ్యక్షుడు కుదారి తిరుపాల్ మరియు సౌత్ జోన్ అధ్యక్షుడు మేకపాటి మాలాద్రి నాయుడు, శ్యామ్ దాన్, సువర్ణమ్మ, సింగవరపు సురేందర్ రెడ్డి, కె.మల్లికార్జున తదితరులు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును కలిసి ప్రజా ఇబ్బందులు పడుతున్న సమస్యలను జాయింట్ కలెక్టర్కుతెలియజేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై జాయింట్ కలెక్టర్ తో చర్చించడం జరిగిందని (ఏపీసిఆర్పిఎఫ్) అధ్యక్షుడు కుదారి తిరుపాల్ తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి



తాళ్ళరేవు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీ విద్య కోసం మరి ముఖ్యంగా బహుజనుల విద్య కోసం సామాజిక అభ్యున్నతి కోసం భారతదేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయునిగా సామాజిక ఉద్యమకారినిగా సంఘ సేవకురాలిగా మరియు రచయిత్రిగా బహుముఖ సేవలు అందించిన విషయం మనందరికీ తెలిసినదే. కరోనాకు ముందు అప్పటి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించియున్నారు. కానీ కరోనా ప్రభావానంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నిలిపివేశారు. కావున మరల రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి నాడు ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి సత్కరించాలని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ఎలిపే ఆశారేఖ పత్రిక ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

## అమెరికా పర్యటన ముగించుకొచ్చిన మున్సిపల్ కమిషనర్ - గురువారం నుండి విధుల్లోకి



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : పిఠాపురం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న నామా కనకారావు సెలవుపై అమెరికాలో కుటుంబం సభ్యులను కలిసేందుకు వెళ్లారు. గురువారం అమెరికా పర్యటన ముగించుకుని పిఠాపురం పట్టణం చేరుకున్నారు. గురువారం నుండి మున్సిపల్ కమిషనర్ గా విధుల్లోకి చేరనున్నారు. ఇప్పటి వరకు ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డి.ఈ పి.రాజు కమిషనర్ బాధ్యతల నుండి తప్పుకోనున్నారు. అమెరికా నుండి వచ్చిన కమిషనర్ నామ కనకారావును మున్సిపల్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతించి అభినందించారు.

# చారిత్రిక రాజమండ్రి పేరును "రాజమండ్రి"గా మార్చి మా ఆత్మగౌరవాన్ని కాపాడండి

**- 2027 రాజమండ్రి పుష్కరాల సందర్బంగా పేపర్ మిల్లు ను ముందుగా మూసి వేయండి - మేడా శ్రీనివాస్, ప్రభుత్వానికి నివేదిక , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్**



రాజమహేంద్రవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : అసాంఘిక రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన "రాజమహేంద్రవరం" పేరును "రాజమంద్రి"గా పేరు మార్చి అధికారిక ప్రకటన చేసి ప్రస్తుత రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవానికి బాసటగా నిలవాలని రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మీడియా సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతు ది 23-7-2027 తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమండ్రికి పుష్కరాలు నిర్వహించుటకు ముహూర్తం ఖరారు చేసారు. ఈ దఫా రాజమండ్రి పుష్కరాలు ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళా తరహాలో ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్ల మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వ అంచనాలు చెపుతున్నాయాన్నారు. 2015 రాజమండ్రి పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుతో పాటుగా దైవ భక్తి, అనుభవం గల అధికారులను రాజమండ్రి పుష్కరాలకు నియమించాలన్నారు. ప్రపంచంలోనే అత్యంత
ప్రాముఖ్యత గల రాజమండ్రి పుష్కరాలకు ప్రభుత్వం ఆరోగ్య భద్రతా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. రాజమండ్రి ప్రజల అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లును పుష్కరాలకు 3 నెలల ముందస్తుగానే మిల్లును మూసేయాలన్నారు. కోట్లాది మంది భక్తులు గోదావరి స్నానాలు ఆచరిస్తారని, మిల్లు ద్వారా విడుదలయ్యే అతి ప్రమాదకర రాసాయనాలు గాలి, నీటిలోను కలుషితమయ్యి భక్తులు ఆరోగ్యాలు క్షేణించే ప్రమాదాలు సంభవిస్తాయని, వాయు కాలుష్యం కూడా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాయాన్నారు. భక్తులు రద్ది పెరిగే కొద్ది ప్రయాగ్ రాజ్, కేరళ, కర్ణాటకలో కొత్త కొత్త వైరస్ లు అక్కడ ప్రజలను భయపెట్టాయని, వైద్యులు సైతం చేతులెత్తెసి ప్రాణ నష్టానికి కారణం అయ్యారన్నారు. అలాటి పరిస్థితులు రాజమండ్రి పుష్కరాల్లో తేలెత్తకుండా ఉండాలంటే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పేపర్ మిల్లును ముందుగా మూసి వేసి ప్రజల ఆరోగ్యాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, భక్తులు రద్దిని ఉగ్రమూకలు గమనించి అవాంచనీయ విద్రోహ ఘటనలకు కుట్రలు చేసే ప్రమాదం వుందని గమనించాలన్నారు. నిఘా వ్యవస్థలను పూర్తి స్థాయిలో పటిష్ట పరచలన్నారు. 2015 సంవత్సరంలో జరిగిన రాజమండ్రి పుష్కరాల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి (నారా చంద్రబాబు నాయుడు) అప్పటి అధికారుల సమాచారం మేరకు రాజమండ్రిగా ఉన్నటువంటి పేరును "రాజమహేంద్రవరం"గా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వేదికగా పేరు మార్చి ప్రకటన చేసారు. నిజానికి ప్రస్తుత రాజమండ్రి అతి పురాతనమైన సాహితీ నగరంగా పేరుంది. కళలకు, దార్మిక సేవలకు, దేశ భక్తి గల యుద్ద నైపుణ్యాలకు ఎంతగానో పేరు గాంచిన నగరం. యజ్ఞ - యాగలకు పుట్టినిల్లు రాజమండ్రి అని గ్రహించాలి. నన్నయ్య, తిక్కన వంటి ఎందరో కవులు సంచరించిన నేల రాజమండ్రి. రాజ రాజ నరేంద్రుని కాలం కన్నా ముందు 2000 సంవత్సరాల పై భడిన పురాతన గొప్ప చరిత్ర ప్రస్తుత రాజమండ్రి దని, రాజమండ్రి నగరాన్ని ఎవరో ఈనాం గానో, బహుమానం గానో, దయతోనో ఇచ్చిన నగరం కాదని ప్రభుత్వం పెద్దలు భావించాలన్నారు. రాజమండ్రి పేరుకు చివర "వరం" అని చేర్చి రాజమహేంద్రవరం అంటు రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవాన్ని గాయపరచటం అన్యాయమైన చర్య. రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన రాజమహేంద్రవరంకు రాజమండ్రి పురాతన చరిత్రకు ఎట్టి సంబంధం లేదు. కూతురుతో సమానం అయిన కన్న కొడుకు భార్య చిత్రాంగి పై చెడు దృషితో మనసు పారేసుకుని సొంత బిడ్డ సారంగుడును హతమార్చిన నీచ చరిత్ర రాజ రాజ నరేంద్రుడు దని, అతని కాలం నాటి కన్నా ముందు కాలం రాజమహేంద్రవరం ను క్షత్రియులు, రాజులు, నవాబులు, మోఘల్లు, నైజాం, డచ్చి వారు, ఆంగ్లేయులు వరకు పాలించిన ఆ నాటి "రాజమంద్రి" "రాజమందిర్" అను నామాలతో ఎంతో ఘనంగా ప్రసిద్ధి గల నగరం రాజమండ్రి అని అధికారిక వర్గాలు గుర్తించాలన్నారు. ప్రభుత్వానికి కొన్ని సూచనలతో ఒక నివేదికను పంపించటం జరిగిందని సమావేశంలో తెలియజేశారు. ఈ విలేఖరుల సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు, కొత్తపల్లి భాస్కర రామం, డి.వి.రమణమూర్తి, దోషి నిషాంత్, బర్ల ప్రసాద్, ఆర్.కె.చెట్టి, ఎమ్.డి.హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, దుద్దే త్రినాద్, కారుమూరి యుగంధర్, గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా, మేడిచర్ల శ్రీనివాసరావు, కొప్పాడ రామరాజు, వాడపల్లి జ్యోతిష్, ద్వాదశి శ్రీనివాసరావు, కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్.ఎఫ్.ఐ పోరాటం ఆగదు - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్**




ఏటూరు నాగారం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వెంకటాపురం మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, "అధ్యయనం -పోరాటం" నినాదంతో డిసెంబర్ 29, 30, 31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన, చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కూడా ఒక తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు... తప్ప విద్యాశాఖకి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినీత్, అరవింద్ మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, దేశభక్తి గీతాల పోటీలు




పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : "సహృదయ మిత్రమండలి రజతోత్సవ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు దేశభక్తి గీతాల పోటీలు పిఠాపురం పట్టణంలోని శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో నిర్వహించబడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. 2026వ సంవత్సరం 2వ శుక్రవారం ఉదయం 10గంటల నుండి వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు జరగనున్నాయి. వ్యాసరచన అంశం : స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువత సామాజిక పాత్ర. చిత్రలేఖనం అంశం : స్వామి వివేకానంద జీవిత సన్నివేశ ఘట్టాలు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ప్యాడు మరియు డ్రాయింగ్ మెటీరియల్ పాల్గొనేవారు తెచ్చుకోవాలని, వ్యాసరచన మరియు డ్రాయింగ్ అవసరమగు పేపర్లు సంస్థ ఇస్తుందని తెలియజేశారు. 3వ తేదీ శనివారం ఉదయం 10.గంటల నుండి దేశభక్తి గీతాల పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గీతాల పోటీల దేశంలో దేశభక్తి, స్ఫూర్తిదాయక గీతాలు మాత్రమే పాడాలని సహృదయ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్ తెలియజేశారు.






# జనవరి 1న విడుదల అవుతున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్

## “సఃకుటుంబానాం”-ఫ్యామిలీస్ తో ప్రీమియర్స్ సక్సెస్





హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 31 : రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం సఃకుటుంబానాం. నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. హెచ్.ఎన్.జి సినిమాస్ ఎల్.ఎల్.పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల దగ్గర ఉన్న సందర్భంగా ఒకరోజు ముందుగానే కొన్ని కుటుంబాలకు ప్రీమియర్స్ వేయగా అద్భుతమైన స్పందన లభించింది. కుటుంబ సమేతంగా వచ్చిన ప్రేక్షకులతో థియేటర్ హౌస్ ఫుల్ కావడం విశేషం. ప్రేక్షకులంతా ఈ చిత్రం కుటుంబ సమేతంగా చూడవలసిందనీ, కుటుంబ విలువలు మరింత అందంగా, అర్థమయ్యే విధంగా ప్రేక్షకులకు చూపించడం వారికి ఎంతో సంతోషంగా అనిపించదని ప్రీమియర్ షో చూసిన ప్రేక్షకులు తెలిపారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. న్యూ ఇయర్ సందర్భంగా 2026 జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 సంవత్సరంలో అందరి జీవితాలు మరింత వెలుగు పొందాలని ప్రేక్షకులకు న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ “సఃకుటుంబానాం” చిత్ర బృందం నూతన సంవత్సర సందర్భంగా జనవరి 1వ తేదీన ఈ చిత్రం విడుదల కానందుని తెలిపారు.

**- తారాగణం :**
రామ్ కిరణ్, మేఘా ఆకాష్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, సత్య, శుభలేఖ సుధాకర్, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు.

**- సాంకేతిక బృందం :**
రచన %ు% దర్శకత్వం : ఉదయ్ శర్మ
నిర్మాత : హెచ్ మహదేవ గౌడ్
సంగీతం : మణి శర్మ
డిఓపి : మధు దాసరి
ఎడిటర్ : శశాంక్ మలి
కొరియోగ్రాఫర్ : చిన్ని ప్రకాష్, భాను, విజయ్ పొలాకి
సాహిత్యం : అనంత శ్రీరామ్
ఆర్ట్ డైరెక్టర్ : పి.ఎస్.వర్మ
ఫైట్స్ : అంజి, కార్తీక్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రోహిత్ కుమార్ పద్మనాభ
పి ఆర్ ఓ : మధు వి ఆర్
డిజిటల్ : డిజిటల్ దుకాణం

# ప్రభాస్ పెళ్లి మారునాడే నా పెళ్లి

### -నవీన్ పోలిఎట్టి సరదా కామెంట్స్



టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి మరోసారి తన హ్యూమర్‌తో ప్రేక్షకులను నవ్వించారు. సంక్రాంతికి విడుదల కానున్న తన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ‘పెళ్లి రిసెప్షన్‘ ఈవెంట్‌లో మీడియా ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు. పెళ్లి గురించి ఎప్పటి నుంచో వస్తున్న వార్తలను ఎప్పుడు నిజం చేస్తారు? అని అడగగా.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో, ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను పెళ్లి చేసుకుంటా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తడమే కాకుండా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. ఎప్పటికప్పుడు తన పెళ్లి ప్రస్తావన వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో జరిగే అవకాశాలు లేవని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పిన నవీన్, ఇకపై తనను కూడా పెళ్లి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దన్న సందేశం ఇచ్చినట్టయ్యింది. అంతేకాదు ప్రభాస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పిన నవీన్.. ప్రభాస్ అన్న స్విగ్గీలో ఆర్డర్ పెడితే ఓటీపీ నాకు వస్తుంది అంటూ మరో సరదా వ్యాఖ్య చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి మాట్లాడుతూ.. తనను ఎక్కువ ప్రశ్నలు అడగకూడదని, ఆమె కోసం తానే మారిపోతానని తెలిపారు.ఇక సంక్రాంతి బాక్సాఫీస్ పోటీపై స్పందించిన నవీన్ పోలిశెట్టి, మెగాస్టార్ చిరంజీవి చిత్రంతో పాటు తన సినిమా విడుదలవుతున్నా ఎలాంటి భయం లేదన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి స్టార్‌గా ఎదగడానికి చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తి అని ప్రశంసించారు. చిరంజీవి నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమాను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు తమ సినిమా 'అనగనగా ఒక రాజు' కూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 14న విడుదలకు సిద్ధంగా ఉండగా, నవీన్ కామెంట్స్‌తో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఈవెంట్ నిర్వహించారు. అందులో నవీన్ పొలిశెట్టి సందడి చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానమిచ్చారు.




# నువ్వు నాకు నచ్చావ్..నేడు రీరిలీజ్




'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం‘ అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు‘ అన్నారు.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com